


సోమవారం 5-1-2026 పేజీ :12





## కొమరం భీమ్ కాలనీవాసుల పోరాట ఫలితమే పాఠశాల ప్రారంభం



## ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే

# కష్టతరమే

### వామ్మో సరండి రోడ్డుపై ప్రయాణం ప్రయాణికుల ఆరోగ్యానికి దుమ్ముధూళి ముప్ప

- ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే కష్టతరమే
- మట్టి తవ్వకాల తరలింపులో నిబంధనలకు అనుమానాలు
- సరండి రోడ్డుకు కెనాల్ కాలువ పాంటి మట్టి తరలింపుపై ప్రజలు అవస్థలు
- మట్టి తవ్వకాల తరలింపు అధికారుల కనుసన్నల్లోనే ఉందా...?
- నిబంధనల ప్రకారమే మట్టి లోడుతో ట్రాక్టర్లను నడి పిస్తున్నారా
- సామాన్య ప్రజలకు లేదా రక్షణ ప్రయాణం

**ఆసిఫాబాద్, జనవరి 04 (ప్రజాజ్యోతి):**

రోడ్డుకు ఇరువైపులా ప్రమాదపు గుంతలు సైతం అలుముకున్నాయి. రోడ్డు సగానికి సగం గుంతలమయంగా ఉందన్నారు.ఇదిలావుండగా ప్రయాణికులకు చెడిపోయిన రహదారితో సమస్యలు రోజురోజుకు తెలెత్తుతున్నాయి. వాంకిడి మండలంలోని సరండి



సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకునే నాధులు ఎవరని సందేహం కలుగుతుంది. పిల్లపాపాలతో పోవాలంటే ఏమవుతుందనని భయమేస్తోంది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఆరోగ్య ప్రయణమే మహా జీవిత గమనం అంటాం అదేమీ ఇక్కడ లేదని పిస్తుంది. ప్రతిరోజూ వాంకిడి మండల కేంద్రం నుంచి, గ్రామాల నుంచి మండల కేంద్రానికి సరండి గ్రామం మీదుగా కొన్ని అనుసంధానం ఉన్న గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. అయితే ఈ సరండి రహదారి మరమ్మతులకు చేరుకుంది. కంకర రాళ్లు తెలి రోడ్డు అద్వాన్నంగా మారింది.

## దేశంలో కళ్ళముందే ఓటు చోరీ జరుగుతున్నది

- సింగరేణి రైటైర్డ్ కార్మికుల పెన్షన్ 10 వేలకు పెంచాలని పార్లమెంట్ లో డిమాండ్ చేశా
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

04





## కోర్టు భవనాల నిర్మాణానికి భూమి పూజ

కోర్టు భవనాల నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

08

అహల్లాధాకర వాతావరణంలో కోర్టు భవనాల నిర్మాణాలపై సంతోషం వ్యక్తం చేసిన హైకోర్టు న్యాయమూర్తి సుజన

# ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే కష్టతరమే

రహదారిపై నిత్యం మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలించడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.రోడ్డు చెడిపోయి బొందలు పడి ముందే దారుణంగా ఉందన్నారు.ఇది కాక మట్టి ట్రాక్టర్లు నడవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని కెనాల్ కాలువ ఇరువైపులా ఉన్న పొలాల నుంచి, కెనాల్ కాలువ పొంటి ఇతరత్రా స్థలాల్లో ఉన్న మట్టిని జేసిబితో తవ్వకాలు చేస్తున్నారు. ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తుండగా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. అతివేగంగా ట్రాక్టర్లను నిత్యం ప్రజల ప్రయాణ కొనసాగించే రహదారిపై నుంచి మట్టిలోడుతో తరలించే నేపథ్యంలో కొన్ని ట్రాక్టర్లు వేగంగా పోతున్నాయన్నారు. సైడ్ కూడా ఇచ్చే తీరిక లేదన్నారు. రహదారి మరమ్మతులకు ఉండటంతో మరింతగా రోడ్డు అధ్వాన్నంగా మారుతోందని ప్రజలు తెలిపారు. ప్రయాణ సమయంలో ట్రాక్టర్లు అధిక వేగంతో పోవడంతో వెనకాల నుంచి వెళ్లే ద్విచక్రవాహన దారులు, స్థానికులు, పాద చారులు పోతున్న ప్రయాణికులు దుమ్మి ధూళికు బలి అవుతున్నారు.దుమ్ముతో నిండి పోతున్నారు. అనారోగ్య పాలవుతున్నామన్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యను అదుపు చేయాలని స్థానికులు కోరుతున్నారు. సరండి గ్రామపంచాయతీ సమీపంలోని పొలాల నుంచి కొందరు అర్ధరాత్రి సమయంలోను మట్టి మాఫియా ను కొనసాగిస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. వీటిపై అధికారులను వివరణ కోరగా అనుమతులు లేవని చెబుతున్నారు.అనుమతులు కొంతవరకు తీసుకుని ఇష్టానుసారంగా ప్రభుత్వ ధనాన్ని కొందరు మట్టి మాఫియా వ్యాపారమే ధనర్జేయంగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. మరి కొందరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అంటూ సొంత పొలాల్లోకి మట్టిని తరలిస్తున్నారు. దీనిపై అధికారులు విచారించాల్సిన అవసరం ఉందంటున్నారు. పలువురు నిత్యం మట్టి లోడుతో వేగంగా వెళ్ళడంతో కొందరు ద్విచక్ర వాహనాల దారులు జంకుతున్నామన్నారు. మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తున్న ట్రాక్టర్లను నిబంధనల ప్రకారం నడిపించడానికి అధికారులు ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని గమనించలని కోరారు.అనుమతులు కొంతవరకు అయితే తరలింపు మరో వైపులుగా సొమ్ము చేసుకుంటూ.. మట్టి మాఫియా దందాను అరికట్టే విదంగా అధికారులు పర్యవేక్షణలో మట్టి తవ్వకాలను కనుసన్నల్లోనే ఉంచాలని పలువురు భావిస్తున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్మికుల మీద ఉన్న ప్రేమతో సింగరేణిలో ఎన్నో సంక్షమ కార్యక్రమాలను అమలు చేశారు

**టిబిజికేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిర్యాల రాజిరెడ్డి , కేతిరెడ్డి సురేందర్ రెడ్డి**



**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్మికుల మీద ఉన్న ప్రేమతో సింగరేణిలో ఎన్నో సంక్షమ కార్యక్రమాలను అమలు చేశారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ( టిబిజికేఎస్ ) అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి , ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి లు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గనిలో ఆదివారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుల ,క్రియాశీల కార్యకర్తల సమావేశాన్ని పెద్దఎత్తున నిర్వహించారు . ముఖ్య అతిథులుగా అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి గారు ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి గారు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ లు హాజరు అయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికులకు చేసిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను, కార్మికులకు ఇచ్చిన హక్కులను వివరించారు . తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షతన హక్కులను సాధించి ఇస్తే వాటిని ఇప్పుడు కార్మికులు వాటిని అనుభవిస్తున్నారన్నారు . సింగరేణి లోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయూసీ లు జాతీయ సంఘాలు చెప్పుకునే సంఘాలు కార్మికులకు చేసింది ఏమీ లేదని ఎన్నికల్లో అనేక హామీలు సింగరేణి కార్మికులకు ఇచ్చి ఇప్పటివరకు ఒకటి కూడా సాధించి కార్మికులకు ఇవ్వలేదని విమర్శించారు. ఒకపక్క సింగరేణి డబ్బులు అన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు వాడుకుంటున్న,సింగరేణి ప్రైవేటుపరం వైపు పెద్ద ఎత్తున అడుగులు వేస్తున్న, రోజురోజుకు సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరుగుతున్న ఈ రెండు సంఘాలకు కొంచెం కూడా పట్టింపు లేదన్నారు ..రానున్న రోజుల్లో టిబిజికేఎస్ యూనియన్ని సింగరేణి వ్యాప్తంగా గెలిపించుకొని సింగరేణిని కాపాడు కుంటూ,మన హక్కులను కాపాడుకుంటూ, మరిన్ని కొత్త హక్కులను సాధించే దిశగా యూనియన్ కు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మీద అభిమానంతో 30 మంది రాజిరెడ్డి సమక్షంలో యూనియన్ కండువా కప్పుకొని యూనియన్ లో జాయిన్ అయ్యారు . జాయిన్ అయినా వారిలో మైనింగ్ స్టాప్ నుంఛి ఓవర్ మెన్ లు సి'-రిలే నుంఛి రవికుమార్ ,బి-రిలే నుంఛి గడ్డం రవీందర్, మైనింగ్ సర్దార్ సత్యనారాయణ, తిరుపతి ట్రామర్, తిరుపతి ఎస్ డి ఎల్ ఆపరేటర్ యాక్టింగ్, వంశీధర్ రెడ్డి బదిలీ వర్కర్,జనరల్ అసిస్టెంట్లు సతీష్, సాగర్,వెంకటేశు వేణు, నరేందర్,రాంజీ,ప్రశాంత్ స్వామి రాజ్ కుమార్, బింగి రాజయ్య ట్రమర్, రవీందర్ బదిలీ వర్కర్, పోషం సపోర్ట్ లు చేరారు . ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, సెంట్రల్ ట్రెజరర్ సతీష్ సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ సత్తయ్య, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, సెంట్రల్ నాయకులు ఎం డి లాల మహ్మద్,బ్రాంచ్ సెక్రటరీ వెంగల కుమారస్వామి, బ్రాంచ్ నాయకులు దేవేందర్, రాజు, శ్రీకాంత్ పిట్ సెక్రటరీ జైపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ షిఫ్ట్ సెక్రటరీలు భగవాన్,రాజ్ కుమార్,కుమార స్వామి, శంకర్ మై నాయకులు రాజు మున్షి, తలారి రవికుమార్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలి

**రెడ్డి కాలనీలో అయ్యప్ప స్వామి దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆకాంక్షంచారు. మంచిర్యాల పట్టణ కేంద్రంలోని రెడ్డి కాలనీలో గల అయ్యప్ప స్వామి దేవాలయాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న అయ్యప్ప స్వాములతో ఎంపీ ఆధ్యాత్మిక అంశాలపై చర్చిస్తూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని. భక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలు సమాజానికి మార్గదర్శకమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు అందరిలో మానసిక శాంతిని కలిగించి, సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం పరిరక్షణే లక్ష్యం: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**వీబీజీ రామ్‌జీ చట్టం రద్దు చేయాలి ఉ మన్‌రేగాను పునరుద్ధరించాలి**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 4 ప్రజా జ్యోతి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (మన్‌రేగా)ను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ)ఉవీబీజీ రామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క డిమాండ్ చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ప్రజల ఉపాధి హక్కు, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులు తిరిగి కల్పించాలని కోరుతూ జైనూర్ మండలం దబోలి గ్రామంలో, లింగాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కరపత్రాలను విడుదల చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తోందని, గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. మన్‌రేగా స్థానంలో తీసుకొచ్చిన వీబీజీ రామ్‌జీ చట్టం గ్రామీణ ప్రజల జీవనాధారాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. గ్రామీణ ఉపాధి వ్యవస్థను బలహీనపరుస్తున్న ఈ ప్రమాదకర విధాన మార్పులను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తిరస్కరిస్తోందని స్పష్టం చేశారు.



# రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన 45 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలి

- గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నాము
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన 45 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నామని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటిసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని నర్సయ్య భవన్ లో ఆదివారం ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు . ఈ ముఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, వాటిల్లో ప్రధానంగా సొంత ఇంటి పథకం, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించడానికి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో మాట్లాడామని దానికి యాజమాన్య సానుకూలంగా స్పందించిందన్నారు. మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్ మెడికల్ అన్ ఫిట్ అయితే వారికి సర్ఫేస్లో సూటబుల్ జాబు ఇప్పించడం జరిగిందని, డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచామని, కార్మికులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందాలన్నారు. ఈ మేరకు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడగా, హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టడానికి యాజమాన్యం ఒప్పుకుందని, త్వరలో దానికి



సంబంధించిన స్పష్టత వస్తుందన్నారు . తాము కార్మికుల సమస్యల పరిష్కారానికై ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై చిత్తశుద్ధితో పని చేస్తుంటే కొన్ని సంఘాలు కావాలని గుర్తింపు సంఘం పైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయని వారికి మన కార్మికులే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలకు భవిష్యత్తులో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈనెల 18 న సిపిఐ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకి మన సింగరేణి కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ముద్రించిన యూనియన్ క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా, వైస్ ప్రెసిడెంట్ కొట్టె కిషన్ రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, బెల్లంపల్లి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, జిఎం చర్చల ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి, బద్రి బుచ్చయ్య, నాగభూషణ్, అడ్డు శ్రీనివాస్, బాలకృష్ణ,సరోజ, అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు, అన్ని కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ డివిజన్స్ తమకు అనుకూలంగా మార్చుకున్నారు

- తప్పుల తడకలతో కూడిన ఓటరు జాబితాను తయారుచేసి గెలవాలని చూస్తుంది
- గర్మిళ్ల జోన్ బిజెపి పార్టీ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్

**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ డివిజన్స్ తమకు అనుకూలంగా మార్చుకొని తప్పుల తడకలతో కూడిన ఓటరు జాబితాను తయారుచేసి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో దొడ్డిదారిన గెలవాలని చూస్తుందని, కుట్రలు చేయడం అప్రజాస్వామ్యమని మంచిర్యాల గర్మిళ్ల జోన్ బిజెపి పార్టీ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ ఆరోపించారు. కుమార్ గర్మిళ్ల జోన్ బిజెపి పార్టీ పరంగా మనవి చేస్తున్నాం, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ల ఆదేశానుసారం, మంచిర్యాల కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ కమిటీ సమావేశం అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు . రాబోయే మంచిర్యాల నగర పాలిక ఎన్నికలపై బూత్ కమిటీ నాయకులు సీనియర్ నాయకులు ఎన్నికల సన్నాహక సమాలోచనలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు . గర్మిళ్ల జోన్ పరిధిలోని 16 కార్పొరేషన్ డివిజన్లకు ఒక్కో డివిజన్ కు ఆయా ఓటర్ జాబితా ఆధారంగా ఒక కన్వీనర్, ఇద్దరు కోకన్వీనర్ల తో పాటు 25 మంది కార్యకర్తలతో కూడిన ఎన్నికల ప్రచార కమిటీని నియామకం చేయాలని నిర్ణయించారు . ఇప్పటికైనా సంబంధించిన యంత్రాంగం అధికార పార్టీకి వత్తాసు పలకకుండా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటించి ప్రజాస్వామ్య ఎన్నికల నిర్వహణకు సమన్యాయం చేయాలని ఓటరు జాబితాలో జరిగిన అనేక అవకతవకలపై ఫైనల్ జాబితా ప్రచరణకు ముందుగానే తప్పులను సవరించాలని బిజెపి పార్టీ



నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తాము గతంలో ఇచ్చిన హామీలైన దంపయాడు, రాళ్లవాగు లాంటి సమస్యను నెరవేర్చాలని అలాగే పట్టణంలో లోపించిన ప్రజా మౌలిక సదుపాయాల పై అధికార యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నామన్నారు . కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలం అయిందని ప్రజలు అనేక రకాల ఇబ్బందులతో సతమతమవుతున్నారని అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు అయినా నగర అభివృద్ధి కొంటు పడిపోయిందని రాబోయే రోజుల్లో ప్రజలు ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ హామీలు నీటిమట్టలు పట్టణ పరిస్థితి అస్తవిస్తమని విమర్శించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి వెంకటేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, ఎన్నికల ప్రభారీలు గోపతి రాజన్న ,గడ్డం సామి రెడ్డి, బెల్లంకొండ మురళి , మోట పలుకుల తిరుపతి, గ అశ్వంత్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి మేరడికొండ శ్రీనివాస్, ముచ్చ కుర్తి కిషోర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాలేజ్ రోడ్ గ్రౌండ్ లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మార్నింగ్ వాక్

**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్ గ్రౌండ్ లో ఆదివారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మార్నింగ్ వాక్ ను జరిపారు. మార్నింగ్ వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తూ మంచిర్యాల పట్టణంలోని సమస్యలను ఎంపీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువకులతో క్రికెట్ ఆడారు . గ్రౌండ్ లో విద్యుత్ స్తంభాలు తీగలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని యువకులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని ఎం పి హామీ ఇచ్చారు.



# రైతులు పంట మార్పిడితో అధిక లాభాలు పొందవచ్చు.

**జన్నారం, జనవరి4(ప్రజాజ్యోతి)** రైతులు తమ పంట పొలాల్లో పంట మార్పిడి చేసుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని, మండలంలోని పొనకల్ క్లస్టర్ ఏఈఓ త్రి సంధ్య అన్నారు. ఆదివారం మండలంలోని పొనకల్ క్లస్టర్ పరిధిలోని గ్రామమైన బాదం పెల్లిలో స్టార్ ఫీల్డ్ వారి షార్క్ మిర్చి పంటపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు ఈ పద్ధతిలో మిర్చి పంటను వేసుకుంటే అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. రైతులు తమ పంట పొలాల్లో తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలన్నారు. ప్రతిసారి వరి, మిర్చి, పత్తి వేయకూడదన్నారు. మేలు రకాలైన వంగడాలు వాడడం వల్ల, చీడ పీడ బాధల నుంచి రక్షించుకోవచ్చు అన్నారు. అనంతరం స్టార్ ఫీల్డ్ వారి షార్క్ మిర్చి విత్తనాల తెలంగాణ ఏరియా సిస్టం మేనేజర్ మక్బుల్ మాట్లాడుతూ, ఈ అధునాతనమైన మిర్చి పంటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ విత్తనాలను మధ్యప్రదేశ్లో 2012 సంవత్సరంలో ఉత్పత్తి చేశామన్నారు. ఎలాంటి వైరస్ సోకకుండా 8 సంవత్సరాలుగా ఈ పంటపై ప్రత్యేక పరిశోధనలు చేశామన్నారు. ప్రతి రైతు ఈ మిర్చి పంట వేసుకుంటే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. అనంతరం ఆ గ్రామ ఆదర్శ రైతులకు, శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సామల విజయ లక్ష్మ రాజం, విడిసి అధ్యక్షులు కాసెట్టి లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ సత్తన్న, రైతులు కాసెట్టి శ్రీనివాస్, బెడద సత్తయ్య, తిరుపతి, రాజయ్య శ్రీనివాస్, మల్లయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



# దేశంలో కళ్ళముందే ఓటు చోరీ జరుగుతున్నది



**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి రైటైర్డ్ కార్మికుల పెన్షన్ ను 10 వేలకు పెంచాలని పార్లమెంట్ లో తాను డిమాండ్ చేశానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు . మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా , ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంపీ ఆఫీసులో పెద్దపల్లి ప్రెస్ మీట్ లో మాట్లాడారు .ముందుగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎన్నికైన నూతనంగా సర్పంచ్ లకు నా హార్థిక శుభాకాంక్షలన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎనికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రజల సంక్షమం గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా,వైద్యం,ఉపాధి పై ఫోకస్ పెట్టిందన్నారు .మంచిర్యాల,పెద్దపల్లి జిల్లాలో ఇండస్ట్రీస్ తీసుకురావడానికి పార్లమెంట్ లో మాట్లాడానని, సెమీ కండక్టర్ యూనిట్ రాజకీయ కారణాలతో ఆంధ్రకు తీసుకెళ్లారన్నారు .500 నుంచి వెయ్యి కోట్లతో సెమీ కండక్టర్ ఇండస్ట్రీస్ తీసుకువస్తామని, మంచిర్యాలలో వందే భారత్ స్టాప్ తీసుకురావడం తో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోయాయని, మంచిర్యాలలో వందే భారత్ హాల్టింగ్ తో రైల్వేకు ఆదాయం సమకూరుతుందన్నారు .ఈఎల్ఐ స్కీమ్ కోసం పార్లమెంట్ లో ప్రస్తావించగా 80 వేల కోట్లు,హమాలీవాడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి 10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, ఉపాధి హామీ పథకాన్ని తీసేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆరోపించారు .ఉపాధి హామీపై తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పార్లమెంటులో గళం విప్పడం జరిగిందని, కూలి దినాలు 100 నుంచి 60 కి కుదింపు చేశారని, 90 వేల కోట్లు ఫండ్స్ తగ్గించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 రేషో కేటాయించడం దుర్మార్గం అని అన్నారు . మహాత్మా గాంధీ పేరు లేకుండా చేయాలనేదే బిజెపి పని ,కేంద్ర ప్రభుత్వం దురాలోచనలతో ముందుకు వెళు తుందన్నారు .మందమర్రి లేదర్ పార్క్ ఏర్పాటు,మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, పెద్దపల్లి మణుగూరు రైల్వే లైన్ కోసం 4 వేల కోట్ల నిధులతో పనులు ప్రారంభం కానున్నాయని, శాశ్వత త్రాగునీటి సమస్య తీర్చేందుకు చెన్నూర్, క్యాతనపల్లిలో అమృత్ స్కిం 2.0 పనులు జరుగుతున్నాయని, ఎన్ ఎచ్ - 163 పెండింగ్ వర్క్ పూర్తి చేయాలని కేంద్ర మంత్రులను డిమాండ్ చేయడం జరిగిందన్నారు .పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎదురవుతున్న సమస్యలపై సీసీఐ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని తెలిపారు .ఇండియకు చైనా, ఉక్రెయిన్ నుంచి యూరియా దిగుమతిలో కేంద్రం విఫలం అయిందని , రామగుండంలోని ప్లాంట్ ను సరిగా నడపకపోవడంతో 12 లక్షల మెట్రిక్ టన్నులకు బదులు 9 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందని, దీంతో రైతంగం ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందన్నారు . బసంత్ నగర్ లో ఏయిర్ పోర్ట్ ఫీజుజుబులిటీ రిపోర్ట్ కోసం 55 లక్షలు మంజూరు చేయడం తో ఎయిర్పోర్ట్ సర్వే జరిగిందని, త్వరలో రామగుండం ఎయిర్ పోర్టు కల సహకారం కానుందన్నారు . గత ప్రభుత్వంలో బాల్క సుమన్ 3 వేల నుంచి 5 వేల కోట్లు ఇసుక స్కామ్ చేశారని, కాంగ్రెస్ పార్టీ పై బాల్క సుమన్ బురద జల్లడం మానుకోవాలని అన్నారు .బెల్లంపల్లిలో జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు రెండు వేల జాబ్ లు ఇవ్వడం జరిగిందని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాదే లక్ష్యంగా కార్యాచరణ చేస్తున్నామన్నారు .బిహార్ ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం ఇంటికి పదివేల రూపాయలు ప్రకటించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని, దేశంలో కళ్ళముందే ఓటు చోరీ జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు .ఈ సమావేశం లో మంచిర్యాల జిల్లా నూతన డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

# ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నాం




**నస్పూర్, జనవరి 4, ప్రజా జ్యోతి :** సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నామని ఏఐటీయుసీ నాయకులు సీతారామయ్య, రాజ్ కుమార్, సిపిఐ నాయకులు శంకర్ లు తెలిపారు. ఆదివారం సీసీసీలోనిఇ నర్సయ్య భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, సొంత ఇంటి పథకం, పెరిక్స్ మీద ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించడానికి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో మాట్లాడామని, యాజమాన్య సానుకూలంగా స్పందించిందని, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్ మెడికల్ అన్ ఫీట్ అయితే వారికి సర్ఫేస్లో సూటబుల్ జాబు ఇప్పించమని, డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచినామని, కార్మికులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందాలని యాజమాన్యంతో మాట్లాడగా హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టడానికి యాజమాన్యం ఒప్పుకుందని త్వరలో దానికి సంబంధించిన స్పష్టత వస్తుందని తెలిపారు. తాము కార్మికుల సమస్యల పరిష్కారానికై ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై చిత్తశుద్ధితో పని చేస్తుంటే కొన్ని సంఘాలు కావాలని గుర్తింపు సంఘం పైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయని వారికి మన కార్మికులే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈనెల 18న సిపిఐ శతజయంతి ఉత్సవాలు, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకి మన సింగరేణి కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు, అనంతరం యూనియన్ క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బాజీ సైదా, కొట్టే కిషన్ రావు, మోత్కూరి కొమురయ్య, రాచర్ల చంద్రమోహన్, అఫ్రోజ్ ఖాన్, ప్రసాద్ రెడ్డి, బద్రి బుచ్చయ్య, నాగభూషణ్, అడ్డు శ్రీనివాస్, బాలకృష్ణ, సరోజ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు గోదావరిలో పడి ఒకరు మృతి.



**జన్నారం,జనవరి4(ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు గోదావరి లో పడి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కుందారపు లక్ష్మనారాయణ(54) తన చిన్న నాన్న కుందారపు చంద్రయ్య తో కలిసి జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం జైనలోని బంధువుల ఇంట్లో జరిగిన కర్మకాండకు గోదావరినది గుండా కాలినడకన వెళ్లి అదే మార్గంలో తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు నదిలోని నీటి మడుగులో పడి మృతి చెందాడు. అతని మృతదేహాన్ని సాయంత్రం గోదావరి నది నీటిమడుగులో గ్రామానికి చెందిన కొందరుకనుగొని నది ఒడ్డుకు చేర్చారు.మృతునికి భార్య పుష్పలతతో పాటు ఇద్దరు కుమారులు వెంకటచారి, రాజ్ కుమార్ ఉన్నారు. మృతదేహం వద్ద భార్య, కుమారులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. స్థానిక ఏఎస్సై రాథోడ్ ఉమేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది

- విద్యార్థులు ఉన్నత లక్ష్యలను సాధించేందుకు కష్టపడి చదవాలి
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యలను సాధించేందుకు కష్టపడి చదవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో ఉన్న మోడల్ స్కూల్‌ను ఆదివారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, భవిష్యత్తులో కల్పించాల్సిన సదుపాయాలపై అధికారులతో న ఎంపీ చర్చించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహార విందులో పాల్గొని వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షమం, నాణ్యమైన విద్య కోసం తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎంపీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడు, మంత్రి లక్ష్మణ్‌ను కలిసిన అజ్మీరా శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 4 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మే మహేష్ కుమార్ గౌడ్‌ను, రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల బొకే అందించారు. అనంతరం ఆసిఫాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై టీపీసీసీ అధ్యక్షుడు, మంత్రితో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం తొలగించి పాత పెన్షన్ విధానం ను అమలు

**టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ గడియారం శ్రీహరి**

**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం తొలగించి పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలని టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కోరారు. టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో నూతన సంవత్సరమును పురస్కరించుకొని హైదరాబాద్‌లో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ను, టీఎన్జీవో కేంద్ర సంఘం కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానం చేశారు . ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ గడియారం శ్రీహరి ఉద్యోగుల సమస్యలపై మాట్లాడారు .కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ కు వివరించారు . తెలంగాణ రాష్ట్రం లో ఉద్యోగుల రావాల్సిన 6 పెండింగ్ డిఏలు ఇవ్వాలని, కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం తొలగించి పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలని, 317 జి ఓ బాధితులకు సత్వర న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 17 శాతం హెచ్ఆర్ఏ ఇప్పించాలని కోరారు. కేంద్ర సంఘం అధ్యక్షులతో చర్చించారు . దీనికి గాను కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ప్రభుత్వంతో మాట్లాడి తొందర్లోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దాంతో ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా టీఎన్జీవో పక్షన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు కందుకూరి సురేష్ బాబు, మంచిర్యాల జిల్లా టీఎన్జీవో కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ కుమార్, పాల్గొన్నారు.





# రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న సత్యనారాయణ గౌడ్

**సారంగాపూర్, జనవరి 04,ప్రజా జ్యోతి:** నిర్మల్ జిల్లా వశిష్ట విద్యా సంస్థల అధినేత సత్యనారాయణ గౌడ్ ఆదివారం మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చంద్రమోహన్ గౌడ్ వారికి శాలువాతో సన్మానించారు. ఆలయ పూజారి లింగం గౌడ్ అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.వీరి వెంట రమేష్ గౌడ్,రమణా గౌడ్ ఉన్నారు.

# దొంగ ఓట్ల నమోదు పై చర్యలు తీసుకోవాలి

## మున్సిపల్ ల్లో పట్టణ బిజెపి పార్టీ ఫిర్యాదు

**ఖానాపూర్ జనవరి 4 (ప్రజా జ్యోతి ) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి చెందిన ఓటర్ లిస్టులో గందరగోళం నెలకొంది ఈ మేరకు ఆదివారం ఖానాపూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ఆధ్వర్యంలో పట్టణంలో సుమారు 2వెల 5 వందలకు పైగా నియోజకవర్గాల పరిధి దాటి నిర్మల్, ఇంద్రవెల్లి రాజుర మస్కాపూర్ గ్రామాలకు సంబంధించిన ఓట్లు నమోదు చేసుకున్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు వీటిపై సమగ్ర దర్యాప్తుచేసి అక్రమ ఓట్లను తొలగించాలని బిజెపి పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస్ అంకం మహేందర్, రవీందర్ రెడ్డి అనిల్ రావు దాసరి, మధురె శ్రీనివాస్ లు అజయ్ తదితరులు డిమాండ్ చేశారు



# గురుకుల ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు చేసుకోవాలి



**సారంగాపూర్, జనవరి 04,ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాంఘిక సంక్షమ గురుకుల బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం చేపట్టిన 5వ,6వ,9వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం పిల్లల తల్లిదండ్రులకు పిసిఈ గాదే గోవర్ధన్ కరపత్రాలు ఇచ్చి వివరించరు. జామ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బి సంగీత మాట్లాడుతు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి కరపత్రం సిబ్బంది ద్వారా అందజేస్తున్నమని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల తల్లిదండ్రులు ప్రోత్సహించి విద్యార్థి, విద్యార్థినులను గురుకుల పరీక్షలో హాజరు పరచాలని కోరారు.

# అందుల అక్షర శిల్పి లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జనవరి 04,ప్రజా జ్యోతి:** స్థానిక గాజుల్ పెట్ కాలనిలో దివ్యాంగుల సంఘ భవనంలో తెలంగాణ దివ్యాంగుల పురనవాస అభివృద్ధి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న మాట్లాడుతూ అందులకు అక్షరాలను నేర్పించి ఈరోజు వేల మంది అందులకు లిపి ద్వారా అక్షరాల సృష్టించి అందులకు నేర్పించారని, కొంతమంది అందులను ఐఏఎస్ గా ఉన్నత శిఖరాలకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెనుగొండ ముత్యం,క్రాంతి, సముద్రాల సత్యనారాయణ, జి వెంకటేష్,భూమేష్,చిన్నక్క,శాంత, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాలలో పాఠకులకు, ఉద్యోగార్థులకు అందుబాటులో అవసరమైన పుస్తకాలు

**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** గ్రంథాలయాలలో పాఠకులకు, ఉద్యోగార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి గ్రంథాలయంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం పి మాట్లాడుతూ, విద్యా రంగం, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలను చేపడుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, సామాగ్రి సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టి అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పాఠకులకు, అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యం ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్**

**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ వైఫల్యం ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అందరు పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 1,22,23,38, 39,55,56 వ డివిజన్ల కు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఆదివారం మంచిర్యాల కేంద్రంలోని, లయన్స్ క్లబ్ (100 ఫిట్స్ రోడ్)లో నిర్వహించారు. ఈ సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ, రాబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యిందని ,ప్రభుత్వ వైఫల్యం ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె సత్యం, మాజీ కౌన్సిలర్ శ్రీపతి శ్రీనివాస్, నాయకులు శ్రీరాముల మల్లేష్, ఎండి.తాజుద్దీన్, పడాల శ్రీనివాస్,పడాల రవీందర్,కర్రు శంకర్ గారు,జెట్టి చరణ్, రాపర్తి కిషోర్,జాడి కల, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# సోయాబీన్ రైతు సమస్యలు పట్టించుకోని సిఎం జిల్లా పర్యటన అడ్డుకుంటాం

**6 న ఆదిలాబాద్ బంద్**

**విజయ వంతం చేయండి మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి):** జిల్లాలో సోయా బీన్స్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పట్టించు కోకుండా జిల్లా కు వచ్చే సిఎం రేవంత్ రెడ్డి పర్య టన ను అడ్డుకుంటామని మా జీ మంత్రి, జిల్లా బిఆర్ ఎస్ పా ర్టీ అధ్యక్షుడు జోగురామన్న హె చ్చరించారు. సోయా కొనుగోళ్ల లో రైతులను ఇబ్బంది పెడుతు న్న సీఎం, రేవంత్ రెడ్డి పర్యట న అడ్డుకుంటామని మాజీ మంత్రి జోగు రామన్న అన్నా రు. ఆదివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మా జీ మంత్రి జోగు రామన్న ఏర్పా టు చేసిన విలేకరుల సమా వే శంలో ఆయన మాట్లాడుతూ సోయా రైతుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు కు నిరస న గా అదిలాబాద్ బంద్ చేప డుతున్నామని, ఈ బంద్ సం పూర్ణ మద్దతు లో ప్రతి ఒక్క రూ భాగస్వామ్యులు కావాలని కోరారు. జోగు రామన్న మాట్లా డుతూ సోయాబీన్ కొనుగోళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులతో రైతుల మానసిక స్థితితో ఆటలాడుకుంటుందన్నారు. రైతులు ఆత్మహత్యలు చే సుకుంటుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు ధైర్యాన్ని కల్పి స్తూ వారికి అండగా నిలుస్తామ న్నారు. రైతులకు పూర్తి న్యాయం జరిగేంతవరకు ఆందోళన కార్యక్రమాలతో ముందుకు పో తామన్నారు. రైతులకు మద్ద తుగా బిఆర్ఎస్ పార్టీ మంగళ వారం నాడు తలపెట్టే ఆదిలా బాద్ బంద్ విజయవంతం చే యాలని పిలుపునిచ్చారు. కా ర్మిక కర్షక. స్వచ్ఛంద సంస్థలు ఆర్టీసీ., చిరు వ్యాపారులు ప్రతి ఒక్కరూ రైతులకు అండగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించాలని జోగు రామన్న కోరారు.ఈ కార్యక్ర మంలో నాయకులు మెట్టు ప్ర హ్లాద్, సాజీదొద్దీన్, గంగ్రత్ రమేష్, అశోక్ స్వామి, యూని స్ అక్బనీ, సేవ్వా జేగదీష్,థ మ్మాపాల్, సంతోష్, బట్టు సతీష్, అన్నెలవసంత్, సంజీయ్, జంగిలి ప్రశాంత్, మ హేష్, తదితరులు పాల్గొన్నారు.

# జాకిర్ గూడ లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం



**సిరికొండ సర్పంచ్ దత్తాత్రి**

**సిరికొండ, జనవరి 4,( ప్రజా జ్యోతి):** సిరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని ఐదవ వార్డు (జాకిర్ గూడ)లో ఉన్న డ్రైనేజీ సమ స్యలను సిసి రోడ్లు, సైడ్ డ్రైనే జీల సమస్యలు త్వరలో పరి ష్కరిస్తామని, ఈ సమస్యల వలన కాలనీ వాసులకు చాలా ఇబ్బంది పడుతున్నారని సిరి కొండ గ్రామ పంచాయతీ స ర్పంచ్ బొడ్డు దత్తాత్రి పేర్కొ న్నారు. ఈ సమస్య కొరకు కా లనీవాసులు అందరూ కలిసి సర్పంచ్ బొడ్డు దత్తాత్రీ వార్డు నెంబర్ షేక్ ఇమామ్ గోర్బండ్ సందీప్ లను పిలిపించి సమ స్యను చూపించారు. ఈ సమ స్యను కాలోనిలో వెళ్లి చూసిన వెంటనే కాలనీ వాసులతో మా ట్లాడి మీ సమస్యకు పరిష్కా రం చేస్తానని గ్రామపంచాయతీ బడ్జెట్ వచ్చిన వెంటనే మీ కా లనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, వ్య వస్థ ను పరిష్కారం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. దీం తో కాలనీవాసులు సర్పంచ్ వా ర్డు సభ్యులకి ధన్యవాదాలు తెలియజేస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ స మస్య పరిష్కారంలో కాలోని వాసులు పాల్గొన్న యాకూబ్ చాచా, షేక్ ఇస్మాయిల్, నందు లాల్, గాగ్రు, సందీప్, జంగు బాపు, సత్యనారాయణ, అత్త ర్, తాజోద్దీన్, ఆన్సర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# సోయాబీన్ కొనుగోలు సమస్య లు పరిష్కరించండి

**డిసిసి అధ్యక్షుడు డా.నరేష్ జాదవ్**

**హాకా భవన్ లోఅధికారులతో విస్తృత చర్చ**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి):** సోయాబీన్ కొనుగోలులో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వాటిని సత్వరమే పరిష్కరించాలని అదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ కోరారు. హాకభవన్ లో తెలంగాణరాష్ట్ర వ్యవసాయ, సహకార చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వర్ రా వు ఆదేశాల మేరకు, తెలంగా ణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో వ్య వసాయ శాఖ మేనేజింగ్ డైరెక్ట ర్, మార్క్ ఫెడ్ ఎండి నాఫెడ్ జి ఎం తో ఆదిలాబాద్ జిల్లా డీ సీసీ అధ్యక్షులు డా. నరేష్ జా దవ్ సోయాబీన్ కొనుగోలు అంశం పై విస్తృతంగా చర్చిం చారు. ఈ సమావేశంలో ఆది లాబాద్ జిల్లా రైతులు ఎదు ర్కొంటున్న సోయాబీన్ మద్ద తు ధర, కొనుగోలు కేంద్రాల ఏ ర్పాటు, ఆలస్యాల నివారణ తదితర సమస్యలను డా. నరే ష్ జాదవ్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభు త్వం తక్షణ చర్యలు చేపట్టాల ని కోరారు.ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు తో పాటు మాజీ టీపీసీసీ ప్రధాన కార్యద ర్శి గంగ్రత్ సుజాత, మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, రైతు సంఘ నా యకులు బండి దత్తాత్రేయ, బో గ్రన్న, గోవర్ధన్, పోశెట్టి, గణ ప తిరెడ్డి, జిల్లా రైతులు తదిత రు లు పాల్గొన్నారు.



# గంగాజలం తెచ్చేందుకు వెళ్తున్న మెస్రం వంశస్తులతో సుగుణక్క భేటీ

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 4 ప్రజా జ్యోతి:** కేస్లాపూర్ నాగోభ మహాపూజల సందర్భంగా గంగాజలం తెచ్చేందుకు కాలినడకన బయలుదేరిన మెస్రం వంశస్తులను కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం కలిశారు. జైనూర్ మండలం దబోలి గ్రామంలో బస చేసిన వంశ పెద్దలతో ఆమె జాతర ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్‌తో కలిసి కలశం, పూజా సామగ్రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగోభ జాతర ఆదివాసీల ఆధ్యాత్మిక, సాంస్కృతిక గుర్తింపుకు ప్రతీక అని సుగుణక్క పేర్కొన్నారు. ఈ నెల 18న గంగాజలంతో నాగోభకు అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న జాతరను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో పోటీ చేస్తాం

**బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్**

**మంచిర్యాల/చెన్నూర్ , 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో పోటీ చేస్తామని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు . చెన్నూరు పట్టణ బీజేపీ కార్యాలయం లో పార్టీ పట్టణ బీజేపీ అధ్యక్షులు తుమ్మ శ్రీపాల్ అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ హాజరు అయ్యారు . అయన మాట్లాడుతూ, నేడు ఈ దేశం లో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్ లో చెన్నూరు పట్టణ ప్రజలు అధిక మెజార్టీ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే అని, అదే విధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల లో కూడా బీజేపీ పార్టీని ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గత ఎన్నికల్లో ఒక్క బీజేపీ మాత్రమే ధీటుగా సమాధానం ఇచ్చిందని, ప్రతి ఒక్క బీజేపీ బూతు స్తాయి నాయకులు, కార్యకర్త పార్టీని గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ గారు,రాపర్తి వెంకటేశ్వర్, జాడి తిరుపతి, కొండపాక చారి, వెంకట నర్సయ్య, కమ్మల శ్రీనివాస్, ఏతం శివకృష్ణ, కాయిత వెంకటేష్, మౌనిక రౌత్ శంకర్, దుర్గాప్రసాద్, రాజన్న, శంకర్, వెంకట్, చిరంజీవి,శ్రీ వర్ధన్,మహిళా నాయకురాళ్ళు శ్రావణి ,స్వరూప, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆత్రం సుగుణక్క పిలుపు: గ్రామ గ్రామా ఉద్యమం చేపట్టండి

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 4 ప్రజా జ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీ నరేగా)ను రద్దు చేసి, కేంద్ర బీజేపీ ప్రభుత్వం పరిచయ పరచిన "వీబీ జీ రామ్ జీ" చట్టం పేద కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తోంది. దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఏఐసీసీ, టీపీసీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఉపాధి హామీ కూలీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు,



నిరసనలు చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయనంతవరకు పోరాటం ఆగదని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆమె అభ్యర్థించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ జనవరి 4( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణం తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గల బాధిత కుటుంబాలను ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జుపటేల్ ఆదివారం పరామర్శించారు ఖానాపూర్ పట్టణంలోని పిస్వాటి వెంకటప్పయ్య కాంగ్రెస్ నాయకులు తల్లి విమలమ్మ ఇటీవల మృతిచెందగా ఇంటికి వెళ్ళి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానూ భూతిని తెలియజేశారు సుర్జా పూర్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్తో మృతి చెందిన పన్నెల వెంకట రాములు కుటుంబాన్ని పరామర్శించి విద్యుత్ ప్రమాద గురైన వివరాలను తెలుసుకున్నారు వెంకట్ రాములు మృతి తీరని లోటని అన్నారుఅన్నారు ఎమ్మెల్యే వెంటఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ మండల స్థాయి



నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పలువురు పట్టణ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆదిలాబాద్ జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి



ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో క్రీడల అ భివృద్ధికి తన వంతు కృషి చే స్తానని ఎమ్మెల్యే పాయల్ శంక ర్ అన్నారు. స్థానిక డైట్ మైదా నంలో కొనసాగుతున్న అటల్ బీహారీ వాజ్పేయి క్రికెట్ టోర్న మెంట్ ఆదివారంతో ముగిసిం ది. ఫైనల్ లో బ్లూ స్టార్ వర్సెస్ ఈగల్ జట్లు మధ్య మ్యాచ్ ఉ త్కంఠ భరితంగా సాగగా బ్లూ స్టార్ జట్టు విజేతగా నిలిచింది. గెలిచిన జట్టుకు రూ: 30 వే లు, రన్నర్ అప్ జట్టుకు రూ: 20 వేలు నగదు బహుమతు లను ఎమ్మెల్యే అందజేశారు. మెన్ ఆఫ్ ది సిరీస్, తదితర బహుమతులు సైతం అందజే శారు. డైట్ గ్రౌండ్లో క్రీడ వసతులు, మరమ్మతులకు నిధులు కావాలని నిర్వాహకులు కోరార ని, వాటి కోసం మూడు లక్షల రూపాయలను వారం రోజుల్లో మంజూరు చేసి ప్రొసిడింగ్ కాపీ లను అందిస్తామని హామీ ఇ చ్చారు. జిల్లా కేంద్రంలోని స్టేడి యాన్ని కూడా ఎంపీ నగేష్ స హకారంతో మరిన్నీవసతులు క్రీడకారులకు కల్పించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నగేష్, లా ల మున్నా, ఆదిత్య, సచిన్, ముజ్జు, కరుణాకర్ రెడ్డి, ధోని జ్యోతి, మదావి రాజు, తది త రులు పాల్గొన్నారు.







## పద్మశాలి సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

**నస్పూర్, జనవరి 4, ప్రజా జ్యోతి:** మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం నస్పూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మి గణపతి మార్కండేయ ఆలయ ప్రాంగణంలో ఎంపిక చేశారు. పట్టణ అధ్యక్షులుగా చిలకాని బొడ్డయ్య, జనరల్ సెక్రటరీగా కుందారపు రమేష్, కోశాధికారిగా చిప్ప రాజబాబు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్నం సాంబయ్య, కుసుమ శంకర్, క్యాతం రాజేష్, సింగని వీరస్వామి పట్టణ పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 2026 సంవత్సరంలో ( పబ్లిక్ మరియు పేడ్ ) సెలవులు రోజులు...

**మంచిర్యాల, 4, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణిలో 2026 సంవత్సరంలో ( పబ్లిక్ మరియు పేడ్ ) సెలవులు రోజులను ప్రకటించారు. కోలిండియాతో పాటు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో 2026 సంవత్సరపు (పబ్లిక్ మరియు పేడ్) సెలవు రోజుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి

1) రిపబ్లిక్ డే (26- జనవరి ) సోమవారం సెలవు.
2) హెూలీ (4- మార్చి) బుధవారం,
3) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి (14- ఏప్రిల్) మంగళవారం,
4) మేడే (1-మే ) శుక్రవారం,
5) ఇండిపెండెన్స్ డే (15- ఆగస్టు) శనివారం,
6) గాంధీ జయంతి (2- అక్టోబర్) శుక్రవారం,
7) దుర్గా పూజ( దసరా పండుగ) (20- అక్టోబర్) మంగళవారం,
8) దీపావళి (8- నవంబర్) ఆదివారం సెలవు రోజులుగా ప్రకటించారు.

## కొక్కిరాల విశ్వప్రసాద్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఘన సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 4 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రసాద్ అన్న క్యాంప్ కార్యాలయంలో మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావును ఇదులవాడ, బూరుగుడా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశ్వప్రసాద్ రావు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన ఇచ్చిన నాయకత్వం, మార్గదర్శకత్వం యువ నాయకులకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మామిడి కిరణ్, మాణిగొండ సంతోష్, యెషయ్య, కొండూ రవి, ఎలాగల మహేష్, జోగుల సాయి వంశీ, గాజుల అశోక్, మేకర్తి సాయి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సీఎం కప్ పోటీల నిర్వహణపై నిర్మల్,ఖానాపూర్ ఎమ్మెల్యేలతో చర్చించిన డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి.



**ఖానాపూర్ జనవరి 4( ప్రజా జ్యోతి ):** జిల్లాలో నిర్వహించనున్న రెండవ సీఎం కప్ పోటీలు-2026 లకు సంబంధించి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి ఆదివారం నిర్మల్, ఖానాపూర్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్ లను వేర్వేరుగా వారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలలో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం కప్ పోటీల నిర్వహణ ఏర్పాట్లను ఎమ్మెల్యేలు, డివైఎస్ఓ ను అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్యేలు..సీఎం కప్ పోటీలలో భాగంగా నిర్వహించే టార్చ్ ర్యాలీ, క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో డివైఎస్ఓతో పాటు, ఎస్ఎఫ్జి సెక్రటరీ రవీందర్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు భోజన్న, ఇమ్రాన్, పోశెట్టి తదితరులు ఉన్నారు.

# కోర్టు భవనాల నిర్మాణానికి భూమి పూజ



**నిర్మల్, జనవరి 04 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి. బి గ్రామ సమీపంలో పలు కోర్టుల భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుజన, లక్ష్మణ్, నర్సింగ్ రావు, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు పాల్గొన్నారు. ముందుగా కోర్టు భవనాల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ చేశారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తి సుజన మాట్లాడుతూ,నూతన కోర్టు భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో నూతన కోర్టు భవనాలకు భూమి పూజ చేయడం సంతోషకరమైన విషయమని వివరించారు. కోర్టు భవనాలను త్వరితగతిన పూర్తి చేసి న్యాయ సేవలకు వినియోగంలోనికి తీసుకురావాలని పేర్కొన్నారు. నూతన కోర్టు భవనాలకు అనువైన స్థలం కేటాయించడం గొప్ప విషయం హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్. జిల్లాలో నూతన కోర్టు భవనాల నిర్మాణానికి చక్కని చదునైన స్థలాన్ని అధికారులు కేటాయించడం ఎంతో సంతోషకరమైన విషయమని వివరించారు. కోర్టులను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయ సేవలు అందించడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. కోర్టు భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. కోర్టుల ఆధునీకరణ ద్వారా న్యాయ సేవల్లో వేగం పెరుగుతుంది అని హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు అన్నారు. కోర్టులు ఆధునీకరణ చెందడం ద్వారా, అధునాతన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా సమాజానికి న్యాయ సేవలు మెరుగ్గా, త్వరితగతిన అందించడానికి వీలు కలుగుతుందని హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు అన్నారు. జిల్లాలో నూతనంగా 12 న్యాయస్థానాల భవనాలకు శంకుస్థాపనలు చేయడం శుభపరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు. నూతన కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజలకు లాభం చేకూరుతుంది అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నూతన జిల్లా కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజలకు న్యాయవాదులకు ఎంతో లాభం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. చించోలి.బి గ్రామ సమీపంలో నూతన కోర్టు భవనాలను నిర్మించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ప్రధాన న్యాయస్థానం పాటు, సీనియర్ జూనియర్ సివిల్ సెషన్స్ పోక్సో, ఎస్సీ, ఎస్టీ, ఫ్యామిలీ న్యాయస్థానాలతో సహా మొత్తం 12 కోర్టు భవనాలను నిర్మించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కోర్టు భవన నిర్మాణాలు అందుబాటులోకి వస్తే ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలతోపాటు న్యాయమూర్తులకు, కోర్టు అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. కోర్టు భవనాల నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, ఎస్పీ జానకి షర్మిలలు మాట్లాడుతూ, నూతన భవనాల నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపనలు చేయడానికి హైకోర్టు న్యాయమూర్తులు జిల్లాకు రావడం సంతోషకరమైన విషయమని తెలిపారు. నూతన న్యాయస్థానాల భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి హాజరైన న్యాయమూర్తులు, కలెక్టర్ ను శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికలు అందజేశారు. అంతకుముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న న్యాయమూర్తులకు, అటవీ శాఖ వసతిగృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.ఐ ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు సాయికుమార్, ఉపేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, ఇతర అధికారులు, కోర్టు అధికారులు, న్యాయమూర్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# లక్ష్మణచాంద మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**లక్ష్మణచాంద, జనవరి 4 (ప్రజా జ్యోతి):** లక్ష్మణచాంద ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని డివిఆర్ ఫంక్షన్ హాల్ లో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు అందరు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జడ్డి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జడ్డి మహేష్ కోశాధికారి మెట్టు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి గుజ్జారి ఈశ్వర్ గౌరవ సలహాదారులు కే.వెంకటేశ్వర రాజు సభ్యులుగా పోతుగంటి నరేష్, గోలి గంగాధర్,మూగ శేఖర్, పోశెట్టి, రాజా గౌడ్, తలారి ముత్యం ఉన్నారు.

# ఆధ్యాత్మిక సేవల్లో భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సంస్థ

**పల్లెల్లో వైద్య శిబిరాలు, దుప్పట్ల పంపిణీ జిల్లా అధ్యక్షులు భీమ్ సింగ్**




**ఖానాపూర్ జనవరి 4( ప్రజా జ్యోతి ) :** పల్లెల్లో ఆధ్యాత్మికతతో పాటు ప్రజలకు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సత్యసాయి సంస్థ అధ్యక్షులు బిల్ సింగ్ జిల్లా సత్యసాయి సంస్థ అధ్యక్షులు తెలిపారుభగవాన్ శ్రీ సత్య సాయి బాబా దివ్య ఆశీస్సులతో శ్రీ సత్య సాయి సేవ సంస్థ నిర్మల్ జిల్లా సత్య సాయి సేవ సమితి ఖానాపూర్ల ఆధ్వర్యంలో ఆదివారం ఖానాపూర్ మండలంలోని గిరిజన గ్రామమైన జిల్లెడుకుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించి 120 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు చలి తట్టుకునేందుకు నిరుపేద కుటుంబా లకు 80 దుప్పట్లను పంపిణీ చేశారు కార్యక్రమంలో పదిమంది సేవాదళ్ సభ్యులు సాయిరాం భక్తులు ప్రజలు పాల్గొన్నారు

# పాత్రికేయులు పరదర్శకంగా వ్యవహరించాలి

**క్యాలెండర్ ఆవిష్కరణలో శాసనసభ్యులు బొజ్జు పటేల్ వెల్లడి**

**ఖానాపూర్ జనవరి 4 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటున్న పాత్రికేయులు పారదర్శకంగా వ్యవహరించాలని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు ఆదివారం ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో ఒక జాతీయ దిన ఇంగ్లీష్ పత్రికకు చెందిన క్యాలెండర్ను ఆవిష్కరించారు పలు సమస్యలు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యే దిశలో వార్త సేకరణ జరిపి ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల అధికారాంగానికి మధ్య నిష్పక్షపాత వార్తలు వెలువడించిన రోజే పాత్రికేయులకు గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు హన్స్ న్యూస్ సర్వీస్ ప్రతినిధి రాచమల్ల రాజశేఖర్ ప్రెస్ క్లబ్ సమన్వయకర్త సీనియర్ పాత్రికేయులు మంత్ర రాజ్యం దేవేందర్ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు దొనికేని దయానంద్, నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ట్రాఫిక్ నిబంధన లపై అవగాహన పెంచుకోవాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ట్రాఫిక్ నిబంధన లు పై అవగాహన పెంచుకోవా లని రవాణా శాఖ అధికారులు సూచించారు. జాతీయ రహ దారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శని వారం ఆదిలాబాద్ పట్టణ పరి ధిలోని ఖానాపూర్ ప్రభుత్వ ఉ న్నత పాఠశాల (ఉర్దూ మీడి యం)లో రవాణా శాఖ ఆధ్వ ర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలు, వాహనాలు నడిపేటప్పుడు పా టించాల్సిన జాగ్రత్తలు, హెల్మె ట్, సీటిబెల్ట్ వినియోగ ప్రాము ఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పని సరిగా పాటించాల్సిన అవస రం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. చిన్న వయస్సు నుంచే రహదారి భ ద్రతపై అవగాహన పెంపొందించుకుంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల ని వారణకు ప్రతి ఒక్కరూ బాధ్య తగా వ్యవహరించి, రహదారి భద్రతా నియమాలను కచ్చి తంగా పాటించాలని పిలుపు నిచ్చారు. ఈ



కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు హరింద్ర కుమార్, నిహారిక విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగించారు. మైనర్లు వాహనాలు నడప రాదని, వాహనాలు నడిపేటప్పు డు హెల్మెట్, సీటిబెల్ట్ తప్పని సరిగా ధరించాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎ. వకీల్‌తో పాటు ఉపాధ్యాయు లు, విద్యార్థులు, రవాణా, పో లీస్, మెడికల్ శాఖలకు చెంది న అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఖానాపూర్ మండలంలో ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేష్ పర్యటన

**ఖానాపూర్ జనవరి 4 (ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గడం నగేష్ ఖానాపూర్ మండలంలో వివిధ కార్యక్రమాల్లో సోమవారం పాల్గొనండి ఉన్నట్లు బిజెపి ఖానాపూర్ పట్టణ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ కీర్తి మనోజ్ లు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానిని కి సర్పంచ్ వార్డు మెంబర్లకు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు జనవరి 5 సోమవారంఉదయం ఎంపీ గెడం నగేష్ బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ల పర్యటన వివరాలను తెలియజేశారు ఉదయం(9:00 గంటలకు చందునాయక్ తాండ గ్రామం9:20 రాజురా 10:00 గంటలకు ఎక్బాల్పూర్ 10:30 గంటలకు సుర్జాపూర్ 11:30 ఖానాపూర్ పట్టణంలో జరిగే మున్సిపాలిటీ బీజేపీ



నాయకుల సమావేశంలో పాల్గొంటారని అన్నారు తదుపరి భోజనం తర్వాత మధ్యాహ్నం 2:00 గంటలకు రంగపేట్ గ్రామంలో జరిగే బీజేపీ సర్పంచ్ వార్డ్ మెంబర్లకు సన్మానం కార్యక్రమంలో పాల్గొంటారని ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు పర్యటనలో లేని బెల్ట్ వైస్ మిగతా గ్రామాల నాయకులు పట్టణంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని బిజెపి మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ కీర్తి మనోజ్ కుమార్లు అన్నారు

## మహిళలకు ఆదర్శం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

**అదనపు కలెక్టర్ శ్యామలాదేవి**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి):** భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయి పూలే అందించిన సేవ లు చిరస్మరణీయమని అదన పు కలెక్టర్ శ్యామలాదేవి అ న్నారు. శనివారం సావిత్రిబా యి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని స్థానిక వి ద్యానగర్ ఎస్సి వసతి గృహం లో ఏర్పాటు చేసిన వేడుకలకు అదనపు కలెక్టర్ అధికారులతో కలిసి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్ర జ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దేశ మొట్ట మొ దటి మహిళా ఉపాధ్యాయు రాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మహిళ సాధికారత, బాల్య వివాహాలు, సతీసహగమనం దురాచారాల నిర్మూలనకు కృషి చేశారని, స మాజ అభివృద్ధికి బాలిక విద్య ఆవశ్యకతను తెలియజేశారని తెలిపారు. బాల బాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్ద డంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, వి ద్యార్థులను సన్మార్గంలో నడి పించే బాధ్యత ఉపాధ్యాయుల దేనని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంలో ఆధునిక సాంకే తికతను వినియోగించుకోవాలని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాల ని తెలిపారు. బాలిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పా ఠశాలలలో విద్యార్థినులకు అ వసరమైన సౌకర్యాలు కల్పించి విద్యను అభ్యసించేలా చైతన్య



పరచాలని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుం దని, ప్రతి ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిం చడంతో పాటు మధ్యాహ్న భో జనంలో మెనూను అమలు చే స్తూ పౌష్టిక ఆహారం అందిస్తుం దని, నిష్ణాతులైన ఉపాధ్యా యుల ద్వారా గుణాత్మక వి ద్యను అందించడం జరుగు తుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమా లు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాల లో ప్రోత్సహించి ఉన్నత స్థా యికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం షెడ్యూ ల్డు కులాల అభివృద్ధి కార్యా లయ ఆవరణలో పూలే దంప తులు, డా. బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కు అదనపు కలెక్టర్, అధికారు లు పూలమాలలు వేసి నివా ళు లు అర్పించారు. ఈ కార్య క్రమాలలో షెడ్యూలు కుల అ భివృద్ధి శాఖ అధికారిని బి. సు నీత, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, ఏవో వర్ణ, కలెక్టరే ట్, సహాయ సంఘిక సంక్షేమ అధికారి నారాయణ రెడ్డి, న ర్సింగ్, అధికారులు, కలెక్టరేట్, వివిధ శాఖల సిబ్బంది, ఉపాఅబశ్రీశ్రీ ధ్యాయులు, విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్ ల నూతన కార్యవర్గం ఎన్నిక

**లక్ష్మణచాంద, జనవరి 4 (ప్రజా జ్యోతి):** మండల సర్పంచుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో మండల సర్పంచుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచుల కార్యవర్గ సంఘం అధ్యక్షుడిగా మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్లేష్ యాదవ్, సభ్యులుగా బూసి ముత్యం, ఒడ్నాల వెంకటి, పసుపుల నరేష్,బి. ముత్యం, అబ్బిడి పుష్ప , ఐట్ల లక్ష్మ, సంఘం రాజ్యలక్ష్మ, పడిగేల లక్ష్మ,లను ఎన్నుకున్నారు. ఇందులో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినీ లకు సన్మానం




**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి) :** అనగారిన వర్గాల కోసం పేద బడుగు బలహీన వర్గాల ప్ర యోజనం కోసం వారిని చది వించడానికి తొలి ఉపాధ్యాయి నిగా మారి సమాజంలో ఉన్న టువంటి అసమానతలను, కు ల వైశ్యామ్యాలను, సామాజిక రుగ్మతలైన సతీ సహ మగ మ నము, బాల్యవివాహాలు, జోగి ని వ్యవస్థ పట్ల సమాజంలో స్త్రీలకు జరుగుతున్న వివక్ష పట్ల గుంతెత్తినటువంటి సావి త్రిబాయి పూలే 195 జన్మది నాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప ది మంది ఉత్తమ ఉపాధ్యాయి నీలకు జిల్లా అడిషనల్ కలెక్ట ర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ స్త్రీలు ఇప్పటికీ కూడా పు రుషాధికే ప్రపంచంలో వెనుక బడి ఉన్నారని, ఒక స్త్రీ విద్యా వంతురాలు అయితే ఆఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ కు టుంబం విద్యలో రాణిస్తుందని సన్మానం పొందిన ఉపాధ్యా యులను అభినందిస్తూ ఇంకా బాధ్యతయుతంగా పనిచేయా లని వారిని కోరారు. సమయా భావం వల్ల ఎక్కువ మందిని ఎంపిక చేయ లేకపోయామని, వచ్చే సంవత్సరం నుంచి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తామని ఆయన తెలియ జే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎ న్. అశోక్ కుమార్, డి సి ఇ బి సెక్రెటరీ కందుల గజేందర్, వి ద్యాశాఖ కార్యాలయం ఏడి వే ణుగోపాల్ గౌడ్, పార్యపుస్తకా ల మేనేజర్ నూ టెంకి సత్య నారాయణ, డిఇఒ సిసి రాజే శ్వర్ పాల్గొన్నారు.

## ఇచ్చోడ మండల సర్పంచుల కార్యవర్గం

**ఇచ్చోడ రూరల్, జనవరి 4, (ప్రజా జ్యోతి):** నూతనంగా ఎన్నికైన ఇచ్చోడ మండలములోని సర్పంచ్ లు అందరు కలిసి కార్యా వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాథోడ్ రమేష్, అధ్యక్షులు గా సర్వాటే ఈశ్వ ర్, ఉపాఅధ్యక్షులు గా షేక్ సై నాజ్ బీ, షేక్ అజీస్, జాధవ్ ప్రి యాంక, ప్రధాన కార్యదర్శి గా రాంచందర్, రాథోడ్ లత, శాం తాబాయి, లలితాబాయి, గౌర వ సభ్యులుగా –శరీపా బీ, ముండే జయశ్రీ, శోభరాని, సు మన్ బాయి, శకుంతల, ఖాతు న్ బీ లను ఏక గ్రీవంగా ఎన్ను కున్నారు.అందరు సర్పంచ్ లు సమావేశం ఏర్పాటు చేసి ఇ చ్చోడ మండల సర్పంచుల సంఘం కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్య దు గాద్దె సుభాష్, మాజీ సర్పం చ్ పాండురంగ్, రషీద్, ప్రవీణ్, సర్వాదే రమేష్, మహేందర్ తదితర నాయకులు పాల్గొ న్నారు.



# దేశ భక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్న ఏకైక సంస్థతపస్





**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**తపస్ 2026 నూతన క్యాలెం డర్ ఆవిష్కరణ**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల లలో జాతీయ భావం, దేశ భక్తి పెంపొందించే ఏకైక సంస్థ తెలం గాణ ఉపాధ్యాయ సంఘం (త పస్) చేస్తున్న కృషి ప్రశంస నీ యం అని ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యుడు గోడం నగేష్ స్పష్టం చేశారు.తెలంగాణ ప్రాం త ఉపాధ్యాయ సంఘం తపస్ 2026 నూతన వాల్ క్యాలెండ ర్ ని అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఆవిష్కరించారు. తపస్ నూతన్ 2026 టేబుల్ క్యాలెం డర్ ని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదివారం ఆవి ష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ తపస్ జిల్లా స్థా యిలో, రాష్ట్ర స్థాయిలో, జాతీ యస్థాయిలో ఉపాధ్యాయ స మస్యల పరిష్కారం కోసం పో రాడుతూ , విద్యార్థుల్లో ఉపా ధ్యాయుల్లో దేశభక్తి, జాతీయ భావం పెంపొందించడానికి చే స్తున్న కృషిని కొనియాడారు. తాను కూడా ఉపాధ్యాయ వృ త్తి నుండి వచ్చానని ఉపాధ్యా య సమస్యలన్నీ నాకు తెలుసని ఖచ్చితంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల కోసం తన వంతు సహకారం అంది స్తానని చెప్పారు. కేంద్ర ప్రభు త్వం విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని జిల్లాలో సైనిక పాఠశాల కొరకు తన వం తు ప్రయత్నం చేస్తానని , ఏ ఉపాధ్యాయ సమస్య ఉన్నా ధైర్యంగా తన వద్దకు రావాలని తనవంతు సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తపస్ ప్ర తి నిధులతో చెప్పారు. అనం తరం అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న విద్యారంగా శ్రేయోభిలాషులకు, ఉపాధ్యా యులందరికీ నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల కోసం తన వంతు కృషి చేస్తానని, వి ద్యారంగ ఉపాధ్యాయ సమస్య లపై అసెంబ్లీలో తన యొక్క వాయిస్ వినిపిస్తానని, తపస్ ప్రతినిధులతో చెప్పారు. ఈ స మావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సునీల్ చౌహా న్, వలబోజు గోపికృష్ణ, బచ్చు వార్ నారాయణ, కేశవ్ రావ్, యాళ్ల ఆకాష్, ఉపేందర్, విలాస్, రాజ్ కుమార్,లస్మన్న, నా రాయణ, దేవ్ రావ్ వివిధ మం డలాల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు, నాయకులు పాల్గొ న్నారు.



# ఆదిలాబాద్‌లో కేంద్ర ప్రభు త్వం నిధులతోనే రైల్వే అండర్ బ్రిడ్జి పనులు

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎం పీ, ఎమ్మెల్యేల భూమి పూజ**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఏ ళ్ళుగా ఎదురుచూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జి నిర్మా ణ పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. స్థానిక తాంసి బస్టాండ్ వద్ద పూర్తిగా కేంద్రం నిధులు 107 కోట్లతో చేపట్టే అండర్ బ్రిడ్జి నిర్మాణాని కి ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఎమ్మెల్యే ఆదివారం భూమిపూ జ చేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ గతంలో పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల సమన్వయంతో నిర్మిం చ తలపెట్టిన అండర్, ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో పనులు అర్థాంతంగా ఆగిపోయాయని అన్నారు. ప్రస్తుతం కేంద్రం పూర్తిస్థాయి నిధులతో ఈ పనులను చేపడ్డటం జరుగుతోందన్నారు. ఎన్నో ఏళ్లుగా మూతపడిన సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం కృషి చేస్తే, తాను ఫ్యాక్టరీ నీ అమ్ము కుంటున్నారని బీఆర్ఎస్ వారు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు నష్టపరిహారం విషయంలో తను అండగా ఉంటానన్నారు.





# రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలి



**అదనపు కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి రాజేశ్వర్**

**ఇచ్చోడ,జనవరి 4, (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పా టించి, ప్రమాద రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దేందు కు అందరూ బాధ్యతగా మెల గాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధి కారి ఎస్. రాజేశ్వర్ అన్నారు. శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలోని బీపీఆర్ పబ్లిక్ స్కూల్‌లో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థు లకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంఅబ్రీ–శ్రీలో ఆయన ముఖ్య అతిథిగా పా ల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్య క్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత అవ సరంపై విద్యార్థులతో వ్యాస రచన, ఉపన్యాసం, రంగోలి, నాటికలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రశం సా పత్రాలను అందజేశారు. అనంతరం





అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి భద్ర త ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేట ప్పుడు సీటు బెల్టు ఉపయోగిం చాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ విని యోగం, మద్యం సేవించి వా హనాలు నడపడం ప్రాణాపా యానికి దారి తీస్తాయని హెచ్చ రించారు. ముఖ్యంగా తల్లిదం డ్రులు మైనర్లకు ఎట్టి పరిస్థితు ల్లోనూ వాహనాలు ఇవ్వకూడ దని, ఇది చట్టరీత్యా నేరమై ప్రమాదాలకు కారణమవు తుందని తెలిపారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయు లతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, సె క్టోరల్ అధికారి తిరుపతి, మం డల విద్యాశాఖ అధికారి బి క్కు, మోటార్ వాహన తని ఖీ అధికారులు శ్రీనివాస్, ప్రదీ ప్, శ్వేత, విద్యార్థులు, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొ న్నారు.

# కొమరం భీమ్ కాలనీవాసుల పోరాట ఫలితమే పాఠశాల ప్రారంభం

**అదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి) :** గత కొంతకాలంగా కొమరం భీం కాలనీవాసులో చేస్తున్న పోరాట ఫలితంగా నేడు ఆ కాలనీలో ప్రభుత్వం పాఠశాల ను ఏర్పాటు చేసిందని, దానికి ప్రారంభోత్సవం తాము చేయ డం ఎంతో గర్వకారణమని అ దిలాబాద్ పార్లమెంటు సభ్యు డు గోడం నగేష్,ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ స్ప ష్టం చేశారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం ను ఆదివా రం ఆదిలాబాద్ శాసనసభ్యు లు పాయల్ శంకర్ తో కలిసి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ ఘణంగా ప్రా రంభోత్సవం చేశారు.ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలోని కొ మురం భీం కాలనీలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుంచి మం జూరు అయిన ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల కంటైనర్ హాల్ ను కొమురం భీం కాలనీలో అ దిలాబాద్ శాసనసభ్యులు పా యల్ శంకర్, అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఐటిడిఏ ఈఈ తానా జీ , ఐటిడిఏ డిడి అంబాజీ, అదిలాబాద్ ఏటిడిఓ నిహారిక, మావల ఎంఈఓ సరోజబాయి ల చేతుల మీదిగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎంపీ , ఎమ్మెల్యే లు మాట్లాడుతూ కుమురం భీం కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనము ప్రారంభం చేయడం సంతోషకర విషయం అని, ఈ సందర్భంగా తమ చే తులతో ప్రారంభించడం గర్వం చదగ్గ విషయమని, ఆదివాసీ ల పోరాటాల ఫలితంగానే ఈ రోజు ప్రాథమిక పాఠశాల సా ధించారన్నారు. కొమురం భీం కాలనీ కు సంబంధించిన ప్రతి విషయంలో మా మద్దతు ఉం టుందని, కొమురం భీమ్ కాల నీలో నివాసం ఉంటున్న ఆది వాసులకు ఇంటి స్థలాలతో పా టు పట్టాలు ఇచ్చేందుకు తాను శాసనసభలో, ఆదిలాబాద్ లో జరిగిన ప్రజా పాలనా ఉత్సవా ల సభలో ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి కి విన్నవి స్తూ ఈ విషయాన్ని తాను మా ట్లాడినానని, కొమరం భీం కాల నీలో నివాసం ఉంటున్న ప్రజ లకు కచ్చితంగా ఇంటి స్థలాల కు పట్టాలిచ్చి వారికి ఇంద్రమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరి నామన్నారు. తాగు నీరు, కరెంట్ సౌకర్యం, రోడ్డు,విద్య, వైద్యం, లాంటి అన్ని సౌకర్యా లు కల్పించడంలో తాము పూ ర్తిగా ఆదివాసీల పక్షంగా ఉండి ఇక్కడ అభివృద్ధి అయ్యే విధం గా, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మీ పోరాటాలతో ప్రతి విజయం మీ



వెంట ఉం టుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీకు సానుకూలం గా ఉందని, వారు ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ఈ సం దర్భాన్ని పురస్కరించుకొని అ దిలాబాద్ పార్లమెంట్ సభ్య లు మాట్లాడుతూ కుమురం భీం కాలనీలో ప్రతి సమస్య ప రిష్కారం కోసం తాను ముందు ఉంటానని తెలియజేశారు. ప్ర స్తుతానికి నీటి కొరత తగ్గించే దుకు తన తరపు నుంచి హ్యాం డ్ పంపులు వేయిస్తానని ఈ సందర్భంగా ఆయన మాటి చ్చారు. ఈ కార్యక్రమంలో మా జీ మంత్రి జోగు రామన్న, బిజె పి నాయకురాలు చిట్యాల సు హాసిని రెడ్డి, జిల్లా రాయి సెంటర్ అధ్యక్షుడు తొడసం అ మృత్ రావు లు హాజరై కొమ రం భీం కాలనీకి తమ వంతు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని, మీ పోరాటంలో తాము కూడా భాగస్వామ్య మై కలిసి కొమరం కాలనీలో ఇంటి స్థలాలకు పట్టాలతో పా టు ఇందిరమ్మ ఇళ్లు, రోడ్డు వి ద్యా, వైద్యం అన్ని సౌకర్యాలు సాధించేవరకు పోరాటంలో కూడా భాగస్వామి అవు తాన ని, బిఆర్ఎస్ పార్టీ తరపున తాను సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నానని ఈ సందర్భం గా వారు అన్నారు. కొమురం భీం కాలనీ కోసం తాను సాను కూలంగానే ఉన్నానని తమ బిఆర్ఎస్ పార్టీ కూడా పూర్తి మద్దతిస్తుందని కాలనీలో కొ మురం భీం విగ్రహం నిర్మాణం లో తన భాగ్య సామ్యం కూడా ఉన్నదని, ఈ కాలనీలో అప్ప ట్లో తాను కూడా కొమురం భీం వర్ధంతి, జయంతి కార్యక్రమా లు భారీ ఎత్తున చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తు డుందెబ్బ రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సం ఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ఉ2002తో ఓటర్ల మ్యాపింగ్ వేగవంతంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి):** ఎస్.ఐ.ఆర్ఉ2002 జాబితా తో 2025 ఓటర్ల జాబితా మ్యా పింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నిక ల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించా రు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్. ఐ.ఆర్) ఓటరు జాబితాపై స మీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 41 శా తం మాత్రమే ఓటర్ల మ్యాపింగ్ పూర్తైందని తెలిపారు.రాబోయే 15 రోజులలో కనీసం 70 శా తం మ్యాపింగ్ పూర్తి చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్.ఐఆర్ఉ2002ను ఎస్.ఎస్.ఆర్ఉ2025తో లింక్ చేసే ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తో వేగవంతం చేయాలని ఆదే శించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి రోజుకు కనీసం 30 ఎంట్రీలు పూర్తి చేసేలా లక్ష్య లు నిర్దేశించాలని చెప్పారు. ఎస్.ఐ.ఆర్ఉ2002లోని ఓట ర్ల నుఎస్.ఎస్.ఆర్ఉ2025తో పాటు కుటుంబ సభ్యులతో లింకేజీ చేసే ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాల ని సూచించారు.ఎస్.ఐ.ఆర్ జాబితా రూపకల్పన





అధికారి కంగా ప్రారంభమైన వెంటనే అవసరమైన మేర ఎన్యుమ రేషన్ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ము ద్రించి, సంబంధిత పోలింగ్ బూత్లకు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చొప్పున బి.ఎల్.ఓల వద్ద అందుబాటులో ఉంచాల ని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నిం గ్ అధికారి, ఏఈఆర్వో, డి ప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో నిత్యం సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, రోజువారీ లక్ష్యలను నిర్దేశించుకొని ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని పద్ధతిగా అమలు చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, పర్యవేక్షకులు పంచపూల తదితరులు పాల్గొన్నారు.



**కొమరం భీమ్ కాలనీ లో పాఠఅబశ్రీశ్రీ శాల ప్రారంభించిన ఎంపీ జీ నగేష్, పాయల్ శంకర్ కెసిఆర్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 3, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంక ర్ తో కలిసి ఆదిలాబాద్ లోని కొమరం భీం కాలనీలో పిల్లల కోసం నూతన పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేశా రు. ముందుగా కాలనీలోని కుమరంభీమ్ విగ్రహానికి పూ లమాలలు వేసి నివాళులు అర్పించగా కాలనీ వాసులు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. కార్యక్రమంలో కొమురం భీం కాలనీవాసులు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాగోబా జాతర ఆదివాసీల ఆ ధ్యాత్మిక, సాంస్కృతిక గుర్తిం పుకు ప్రతీక

**గంగాజలం తెచ్చేందుకు బయ లు దేరిన మెస్రం వంశస్తులతో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సు గుణక్క బేటీ**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి):** ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోభ మహా పూజల సంద ర్భంగా గంగాజలం తెచ్చేందుకు కాలినడకన బయలుదేరిన మె స్రం వంశస్తులను కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆ త్రం సుగుణక్క ఆదివారం మ ర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం రాత్రి జైనూర్ మండ లం దబోలి గ్రామంలో బస చేసి న మెస్రం వంశస్తుల పెద్దలతో ఆదివారం ఉదయం ప్రత్యేకం గా బేటీ అయిన సుగుణక్క జా తర ఏర్పాట్లు, కార్యక్రమాల వి వరాలను అడిగి తెలుసు కు న్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వ నాథ్ తో కలిసి కలశం, పూజా సామగ్రికి ప్రత్యేక పూజలు ని ర్వహించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, కేస్లా పూర్ నాగోబా జాతర ఆదివా సీల ఆధ్యాత్మిక, సాంస్కృతిక గుర్తింపుకు ప్రతీక అని పేర్కొ న్నారు. గంగాజలంతో ఈ నెల 18న అర్ధరాత్రి నాగోబాకు అభి షేకం చేయనున్నట్లు గుర్తు చే స్తూ, ఈ పవిత్ర ఘట్టానికి రా ష్ట్రం నలుమూలల నుంచి భ క్తులు, ముఖ్యంగా ఆదివాసి గి రిజనులు పెద్ద సంఖ్యలో తర లిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వ హిస్తున్న నాగోబా జాతరను ప్ర తి ఒక్కరూ విజయవంతం చే యాలని, శాంతియుతంగా, భ క్తిశ్రద్ధలతో పాల్గొని ఆదివాసీ సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని సుగు ణక్క కోరారు. నాగోబా దీవెన లతో జిల్లా ప్రజలందరికీ శుభం, శాంతి, సమృద్ధి కలగాలని ఆ మె ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో సర్పంచులు ఉయిక చందన్ షా, పెందోర్ అర్జున్, రాథోడ్ రాందాస్, తొడసం రా జేందర్, దుర్వ నాగేష్, మెస్రం నాగేష్, వెడ్మ జంగు బాయి, మండలం అధ్యక్షులు షైక్ ము ఖీబ్, ఆత్మ చైర్మన్ రమేష్, నా యకులు మెస్రం అంబాజీ రా వ్, అజ్జు లాల, రమేష్, గంగా రాం, దత్తు, ఆదివాసీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

